# సత్యవాక్కు

క్రైస్తవ మాస పత్రిక

THE WORD OF TRUTH

## మీకొక సదవకాశము !

క్రీస్తు సంఘములు సమర్పించుచున్న "సత్య వాణి" యను రేడియో కార్యక్రమముద్వారా లక్షలాది ప్రజలు గొప్ప ఆత్మీయ మేలులను పొంది యున్నారు. మరికొందరు మేము ప్రచురించిన తెలుగు పుస్తకములద్వారా మేలు పొంది యున్నారు.

మీరు బైబిలు సత్యములను సులువుగా గ్రహించు నిమిత్తము మేము ముద్రించిన సత్యవాణి రేడియో ప్రసంగములు, తదితర పుస్తకములు 20 రకములు మావద్ద ఉన్నవి. అవియేగాక రాబోవు రెండు సంవత్సరములలోను సత్యవాక్కు మాసపత్రికను మీరు క్రమముగా పొందవలెనంటే ఈ దిగువ చిరునామాకు రూ. 15/- లు మాత్రము పోస్టేజీ ఖర్చులకు పంపించి మీ పేరు నమోదు చేయించుకొనండి! మీ యింటిలో ఒక మినీ క్రైస్తవ గ్రంథాలయాన్ని తెరవండి!!

**SATYA VANI**
(P.O. Box 80) Seshagiri Rao St.
KAKINADA-533 004

గమనిక :- మీరు M.O. పంపునప్పుడు, మాకు ఉత్తరములు వ్రాయునప్పుడు, మీ అడ్రసులో మార్పు కలిగినప్పుడు మీ సత్యవాక్కు నంబరును మాకు తెలియజేయండి. ఇది అత్యవసరం !!

Razan Electric Press, Kakinada.

# సత్యవాక్కు

**THE WORD OF TRUTH**

P.O. Box 80, KAKINADA, A.P 533 001.

Editor : J.C. CHOATE

Managing Editor : JOSHUA GOOTAM

Pleading for Restoration of First Century Christianity

సంపుటి **11** | మే **1991** | సంచిక **10**


## సంపాదకీయము

### సహోదరత్వము కలిగియుండుట యందలి ఆశీర్వాదము

### (The Blessing of Having a Brotherhood)

మనము ప్రభువునకు విధేయులమైన యెడల ఆయన మనలను తన సంఘముతో చేర్చును. అప్పుడు మనము క్రీస్తునందు సహోదరుల మగుదుమని బైబిలు బోధించుచున్నది. "యేసుక్రీస్తునందు మీరందరు విశ్వాసమువలన దేవుని కుమారులై యున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు. ఇందులో యూదుడని గ్రీసుదేశస్థుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీయని లేదు; యేసుక్రీస్తునందు మీరందరును ఏకముగా ఉన్నారు" (గలతి 3:26-28).

క్రీస్తు శరీరమునకు శిరస్సు అని చెప్పబడినది (కొలస్స 1:18). శరీరమునందు అనేక అవయవములుండును. "ఏలాగు శరీరము ఏకమై

యున్నను అనేకమైన అవయవములు కలిగియున్నదో, యేలాగు శరీరముయొక్క అవయవము లన్నియు అనేకములై యున్నను ఒక్క శరీరమై యున్నదో, ఆలాగే క్రీస్తు ఉన్నాడు. ఏలాగనగా యూదులమైనను, గ్రీసు దేశస్థులమైనను, దాసులమైనను, స్వతంత్రులమైనను మన మందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి. మన మందరము ఒక్క ఆత్మను పానముచేసినవారమైతిమి. శరీర మొక్కటే అవయవముగా ఉండక అనేకమైన అవయవములుగా ఉన్నది" (1 కొరింథీ 12 : 12-14). భౌతిక శరీరమందలి అవయవము లన్నియు కలిసి ఎట్లు పనిచేయునో ఆలాగున శరీరమందలి అవయవము లన్నియు పనిచేయవలెనని అతడు వివరించెను. "అవయవములు అనేకములైనను శరీరమొక్కటే అని అతడు చెప్పుచున్నాడు" (1 కొరిం 12:20). "అటువలె మీరు క్రీస్తుయొక్క శరీరమైయుండి వేరువేరుగా అవయవములై యున్నారు" (1 కొరింథీ 12:27). ఒకే దేవుడు, ఒకే ప్రభువు, ఒకే ఆత్మ, శరీరము కూడ ఒక్కటే (ఎఫె 4:4-6).

శరీర మనగా నేమి ? "సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు. ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యము కలుగు నిమిత్తము ఆయన ఆదియైయుండి మృతులలోనుండి లేచుటలో ఆదిసంభూతుడాయెను" కొలస్స 1 : 18. క్రీస్తునుగూర్చి పౌలు ఈలాగున చెప్పెను: "మరియు సమస్తమును ఆయన పాదములక్రింద ఉంచి, సమస్తముపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము. సమస్తమును పూర్తిగా నింపుచున్న వాని సంపూర్ణతయై యున్నది" (ఎఫె 1:22-23). క్రీస్తు శరీరమునకు శిరస్సు, శరీరమందలి అవయవము లెవరనగా క్రైస్తవులు లేక దేవుని పిల్లలు. ఆ శరీరము సంఘము అని లేఖనములు బోధించుచున్నవి. అనగా ఒక సంఘమున్నది. అది క్రీస్తునకు చెందియున్నది. సంఘమనగా శరీరమని, శరీర

మనగా సంఘమని మనకు తెలియుచున్నది. కొలస్స 1 : 18 నందు ఎఫె 1:22-23 నందు పౌలు ఈ విషయాన్ని స్పష్టము చేసెను.

సంఘమనగా దేవుని ఇల్లు అని చెప్పబడింది (1 పేతు 4 : 17; 1 తిమో 3:15). హెబ్రీ లేఖకుడు 'క్రీస్తు తన యింటిమీద నమ్మకముగా ఉన్నాడని' వ్రాయుచున్నాడు. హెబ్రీ 3:6 ఆ యిల్లు దేవుని సంఘము లేదా క్రీస్తు సంఘము అని చెప్పబడింది. 1 తిమోతి 3:15. యిల్లు అని చెప్పటలో కుటుంబము లేక ఆత్మసంబంధమైన కుటుంబము అని అర్థము వచ్చుచున్నది. క్రీస్తు శిరస్సు, సభ్యులందరు సహోదరులు, సహోదరీలై యుండి కుటుంబముగా ఉన్నారు.

సంఘము సార్వత్రికమైనది (మత్త 16 : 18). కాని స్థానిక సభ్యులతో ఏర్పడినను సమాజము (సంఘము) ప్రపంచమంతయు అనేక స్థానిక సంఘములుగా (క్రీస్తు సంఘములు) విస్తరించియున్నది. ఒక దేశములో ఒకే సంఘము ప్రభువు సంఘము, స్థానిక సంఘములుగా దేశమంతయు విస్తరించి యున్నది. స్థానిక ప్రజలు ప్రభువునకు విధేయులై సంఘముతో చేర్చబడి సంఘమందు ఒక భాగముగా ఉన్నారు. దేశములోని సంఘములన్నియు వాటి సభ్యులందరు వారితో ఏర్పరచబడిన సంఘములన్నియు క్రీస్తులో ఏకమైయున్నవి. వారి మధ్య ఐక్యత ఉన్నది. వారందరు ఒకే ప్రభువు సంఘమందు భాగమైయున్నారు. వారు క్రీస్తును శిరస్సుగా అంగీకరించి ఒకే నామమును ధరించి, ఒకే విధముగా ఆరాధించి ఒకే విధముగా ఆరాధించి ఒకే సత్యమును ప్రకటించువారు. వారి మధ్య సన్నిహిత సంబంధము, ఏకత్వము, సహోదరత్వము ఉన్నది. వారు ఒకే కుటుంబములో సహోదరులు సహోదరీలై యున్నారు. వారు ఒకరి నొకరు దర్శించి నప్పుడు కలిసి ఆరాధించుదురు. వారు కలిసి పనిచేసి ఒకరి నొకరు ప్రోత్సాహ పరచుకొందురు, వారి అవసరాలలో సహాకరించ కొందురు. స్థానికంగా వారు స్వల్పసంఖ్యలో ఉన్నప్పటికీ దేశవ్యా ముగా ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. వ్యక్తిగతముగా వారు బ

హీనులైనప్పటికిని కలిసి పని చేసినపుడు బలవంతులు, సహోదరత్వము నందు ఆశీర్వదింప బడినవారు. పేతురు ఇట్లు చెప్పెను : "అందరిని సన్మానించుడి, సహోదరులను ప్రేమించుడి. దేవునికి భయపడుడి, రాజును సన్మానించుడి" 1 పేతు 2 : 17.

ప్రభువు ప్రజల మధ్య సహోదర ప్రేమను గూర్చి లేఖనములు బోధించుచున్నవి. హెబ్రీ లేఖకుడు ఇట్లు చెప్పెను: "సహోదర ప్రేమ నిలువరముగా ఉండనీయుడి" (హెబ్రీ 13 : 1). పౌలు థెస్సలోనికయ క్రైస్తవులకు ఈలాగు వ్రాసెను. "సహోదర ప్రేమను గూర్చి మీకు వ్రాయనక్కరలేదు. మీరు ఒకని నొకడు ప్రేమించుటకు దేవుని చేతనే నేర్పబడితిరి" (1 థెస్స 4:9). క్రైస్తవ కృపల కట్టికలో సహోదర ప్రేమను పేతురు వ్రాసెను. క్రైస్తవులు తమ ఎదుగుదల విషయములో సహోదర ప్రేమను తమ జీవితములలో అలవరచుకొన వలెనని పేతురు చెప్పెను. (2 పేతు 1:7). సహోదర ప్రేమ అనగా నేమి ? ఇది ఒకరి కొకరి కొరకైనది. సహోదరుడు సహోదరుని, సహోదరి సహోదరిని ప్రేమించుటయే. దీని అర్థమేదనగా ఎక్కడ సహోదర ప్రేమ ఉన్నదో అక్కడ ఒకరి నొకరు ప్రశంసించు కొందురు. ఒకరి యెడల ఒకరు దయకలిగి కలిసి పనిచేసి ఏకత్వముతో జీవించుదురు.

సంఘము లేదా క్రీస్తు శరీరము భౌతిక శరీరముతో పోల్చ బడినది. ఈ పోలిక 1 కొరింథీ 12వ అధ్యాయమునందు మనము చదువ వచ్చును. అవయవములు కలిసి పనిచేసి, సహకరించుకొనుటకు బదులు ఒకదాని కొకటి విరుద్ధముగా పనిచేయుటలేదు. అసూయపడి ఒకదాని నొకటి గాయపరచుకొన యత్నించుటలేదు. అలాగునసే ప్రభువు కుటుంబము ఉండవలెను. సభ్యులందరు ఐకమత్యముగా కలిసి పనిచేసి ఒకరి కొకరు సహకరించుకొని దయకలిగియుండవలెను.

అప్పుడు వారు ఒకరి నొకరు వ్యతిరేకించరు, గాయపరచుకొనరు, అసూయపడరు. ఎందువలన! ఎందుకనగా వారు ఏకీభవించియున్నారు, కలిసి ఉన్నారు, ఏకమైయున్నారు. ఇదే వారి బలము. ఒకరి కొకరికి విరోధముగా పనిచేయుట, వ్యతిరేకించుట వలన వారిని వారే గాయపరచుకొందురు. ఎవరు ఇట్టి పనిని జరిగిస్తారు !

ప్రపంచ మంతటిలోను, మనదేశములోను మనకు సహోదర్యము కలదు. మనము ఎక్కడికి వెళ్ళినను మన అక్క చెల్లెళ్ళు, అన్నదమ్ములు ఉన్నారు. మనము ఎచ్చటికి వెళ్ళినను మనలను ఆహ్వానించువారు కలరు. మనము కలిసి ఆరాధించి ఒకరి నొకరము ప్రోత్సాహపరచుకొందుము. మనము వేర్వేరు దేశపౌరులమైనప్పటికిని వేరువేరు ప్రాంతాలలో నివసించినను, వివిధ భాషలు మాటలాడినను, వేరువేరు వృత్తులలో పని చేసినను, యింకా అనేకములైన వ్యత్యాసములు మనమధ్య నున్ననూ క్రీస్తులో మనము ఏకమైయున్నాము. మనమధ్య సమానత్వమున్నదని ఒప్పుకొందుము. మనము వివిధ దేశాల పౌరులమైనను, స్త్రీలమైనను, పురుషులమైనను, వివిధ భాషలు మాటలాడిననూ ఆయన మనలను తన ప్రజలనుగానే చూచుచున్నాడు. ఆయనను సేవించువారిని ప్రేమించుచున్నాడు. ఆయన ఎవరిని రక్షించెనో, ఆయనకు ఎవరైతే చెందియున్నారో, ఎవరిని ఆయన ఆశీర్వదించుచున్నాడో ఎవరికొరకైతే ఒకానొక దినాన తిరిగి వచ్చునో వారిని చూచుచున్నాడు. పౌలు ఈ విషయాన్ని ఈ విధముగా వివరించెను: "ఒకని యెడల ఒకడు దయకలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరికొకరు క్షమించుడి" (ఎఫె 4:32).

ఇట్టి నడిపింపులో, సహోదరత్వములో ప్రపంచమందలి ఈ గొప్ప పనిలో పాలుపొందుట ఎంత ఘనము! ★

# విధేయత అవసరం

## ( Obedience Necessary )

"ఆయన కుమారుడై యుండియు తాను పొందిన శ్రమలవలన విధేయతను నేర్చుకొనెను. మరియు ఆయన సంపూర్ణ సిద్ధి పొందినవాడై, తనకు విధేయులైన వారి కందరికిని నిత్య రక్షణకు కారకుడాయెను" ( హెబ్రీ 5 : 8,9).

ఈ దినములలో "అణకువ" లేక "విధేయత" అనునది ఒక క్రొత్త పదమువలె కనబడుచున్నది! పిల్లలు తల్లి దండ్రులకు అణగిమణిగి యుండుట అరుదై పోయినది; దేశ పౌరులు పౌరసంబంధమైన నేరసంబంధమైన ప్రభుత్వ చట్టాలను గౌరవించకుండ అవిధేయులై తరచు ధిక్కరించడం పరిపాటయినది. ఇక ప్రజలయితే ఎప్పటికప్పుడు దేవుని చట్టాన్ని ఆజ్ఞలను తిరుగుబాటు ధోరణిలో తిరస్కరిస్తూనే యున్నారు. మనకు సకాలంలో అపొస్తలుడు పౌలు ద్వారా ఈ క్రింది వాక్యము ప్రవచింపబడినది— "అంత్య దినములలో అపాయకరమైన కాలములు వచ్చునని తెలుసుకొనుము. ఏలాగనగా మనుష్యులు స్వార్థపరులు, ధనాపేక్షులు, బింకములాడువారు, అహంకారులు, దూషకులు, తల్లితండ్రులకు, అవిధేయులు, కృతజ్ఞత లేనివారు, అపవిత్రులు అనురాగ రహితులు, అతిద్వేషులు, అపవాదకులు, అజితేంద్రియులు, క్రూరులు, సజ్జనద్వేషులు, ద్రోహులు, మూర్ఖులు, గర్వాంధులు, దేవుని కంటె సుఖానుభవము నెక్కువగా ప్రేమించువారు" (2తిమో3:1-4).

## గొప్ప మాదిరి

దేవుడు తన చిత్తమునకు సంపూర్ణ విధేయతను చూపే మాదిరిని క్రొత్తనిబంధనలో తేటపరచెను. "క్రీస్తుకూడ మీ కొరకు బాధపడి, మీరు తన అడుగు జాడలయందు నడచుకొనునట్లు మీకు

మాదిరి యుంచి పోయెను. ఆయన పాపము చేయలేదు; ఆయన నోటను ఏ కపటమును కనబడలేదు" (1 పేతురు 2 : 21, 22). క్రీస్తు చూపిన విధేయతను గ్రహించి కూడ "స్వాతంత్ర్యము నిచ్చు సంపూర్ణ నియమము" (యాకోబు 1:25)నకు వ్యతిరేకముగా తిరిగి వట్లయిన మనకు యిక క్షమాపణే యుండదు. యేసు క్రీస్తు తన పండ్రెండవ యేటనే తన తండ్రి చేయు పనిలో అణకువగా సహకరించుట నేర్చుకొనెను (లూకా 2 : 42; 51).

ఆయన తన నిర్విరామ సేవలో ఈ విధంగా నొక్కి చెబుతుండే వాడు: "పగలున్నంత వరకు నన్ను పంపినవాని క్రియలు మనము చేయుచుండవలెను; రాత్రి వచ్చుచున్నది. అప్పుడెవడును పనిచేయ లేడు (యోహాను 9 : 4). దీనిని బట్టి దేవుని చిత్తమును నెరవేర్చుటలో "విధేయత"ను కలిగియుండాలని, అంతేకాక "తక్షణమే" చేయాలని బోధపడుచున్నది. అవకాశము అర్హత ఉన్నపుడే మనిషి ఆత్మీయ ఫలాలు పొందడానికి ఒక పథకం ప్రకారం పనిచేయాలి.

కపాల స్థల మనబడే గొల్గొతా అను చోట సిలువవేయబడే సన్నివేశానికి ముందు ఒలీవ కొండమీద ఆయన చేసిన ఆఖరి ప్రార్థన, "తండ్రీ, ఈ గిన్నె నాయొద్దనుండి తొలగించుటకు నీ చిత్తమైతే తొలగించుము; అయినను నాయిష్టము కాదు నీ చిత్తమే సిద్ధించుగాక అని ప్రార్థించెను" (లూకా 22 : 42). ఇందులో మనకు విధేయతను ప్రబోధించెను.

## పరలోకం విధేయులకే

పరలోకములో ఎవరు ప్రవేశిస్తారు ! అను ప్రశ్నకు "విధేయులే" అని లేఖనాలు గంటా పథంగా చెప్పుచున్నవి. కొండమీది ప్రసంగంలో రక్షకుడు "—ప్రభువా ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడుగాని పరలోక

మందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును" (మత్తయి 4 : 21) అని హెచ్చరించెను. తండ్రి చిత్తమునే నెరవేర్చాలి! ఈ క్రొత్తనిబంధన చట్టము నీ కొరకు, నా కొరకు అందరి కొరకు క్రీస్తు చనిపోయిన నాటినుండి ఈయబడియున్నది.

యోహాను ప్రకటన గ్రంథం చివరి పుటను వ్రాస్తూ ఆయన ఆజ్ఞలను శిరసావహించు వారు ధన్యులు, వారు జీవవృక్షమునకు హక్కుదారులై గుమ్మముల గుండా పట్టణములో ప్రవేశింతురని చెప్పెను (ప్రకటన 22 : 14).

ఎక్కడయితే జీవజలములు ప్రవహిస్తూ వున్నవో; ఎక్కడ నిత్యము జీవ వృక్షములు ఫలిస్తూ ఉన్నవో; ఎక్కడ కన్నీళ్ళకు చోటు లేదో; ఎక్కడ చావు, దుఃఖము కనరాదో; ఎక్కడ ఏడ్పు బాధ వుండవో— ఆ పరలోక నివాసములో విధేయులకు మాత్రమే స్థానము కలదు, వారే దానికి అర్హులు.

అసలు ఎందుకు ఈ ప్రజలలో అనేకులు క్రీస్తు బోధకు క్రొత్త నిబంధన లేఖకులను లక్ష్యపెట్టక యున్నారు? ఇహలోక దురాశలలో పడి నిత్య సంతోషాన్ని కలిగించు పరలోక ద్వారాన్ని బలవంతంగా మూయుచున్నారు!

దేవుని చిత్తమును వినక పోయినట్లయిన, మనంతట మనమే రక్షించే శక్తిగల సువార్తనుండి వేరు చేయబడుచున్నామని గ్రహించాలి (రోమ 1:16). క్రీస్తును అంగీకరింపక ఆయన యందు విశ్వాసముంచక పోయినట్లయితే నిశ్చయము మనంతట మనమే పాపములోనే యుండి చనిపోవుదము (యోహాను 8 : 24). ఎవరయితే మారు మనస్సు పొందే అవకాశాన్ని జారవిడచు కుంటారో వారు పాపములు తుడిచివేయబడే అధికృతను కోల్పోవుచున్నారు. ఏలయనగా పాపము వలన వచ్చు జీతము మరణము (రోమ6:23). క్రీస్తు దేవుని కుమారుడని

ఒప్పుకొనక పోయినట్లయితే—ప్రతి మంచిని, సంపూర్ణ వరములను యిచ్చువాడు, వెలుగులకు తండ్రి అయిన దేవుని తిరస్కరించుటే (మత్తయి 10 : 32, 33).

మరి ముఖ్యముగా ఎవరయితే క్రొత్తనిబంధన బాప్తిస్మమును (మత్తయి 28 : 18-20; మార్కు 16 : 15, 16) క్రీస్తే ఆజ్ఞాపించెనని ఒప్పుకోరో వారు క్రీస్తు సిలువపై కార్చిన రక్తము యొక్క విమోచనా శక్తిని అనగా పాపక్షమాపణా శక్తిని (రోమా 6 : 3-6; కొలస్స 2 : 12, 13) శంకించి, తిరస్కరించు వారగుదురు. దేవుని వాక్యానికి ఏమి కలిపిన, ఏమి తీసివేసిన అది అవిధేయతే అగును; దాని పర్యవసానము ప్రకటన 22 : 18, 19.

మానవుని అవిధేయత, తిరుగుబాటు ధోరణికి పరిష్కారం ఏమిటి ! ఒక్కసారి వెనక్కి యెరూషలేము వెళ్ళి "క్రీస్తు మనస్సు" (ఫిలిప్పీ 2:5-8) తెలుసుకొందము. అందుచేత నీవు, నేను అందరము క్రీస్తుయొక్క మరణ సమాధి పునరుత్థానములలో పాలివారమవుదము (రోమ 6:3, 4). "బాప్తిస్మమందు ఆయనతో కూడ పాతిపెట్టబడి—దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా ఆయనతో కూడ లేచితిరి (కొలస్స 2 : 13).

మనం ఒక్కసారి సమూయేలు యొక్క భావనను పరిశీలించుదము: "బలులు అర్పించుట కంటె ఆజ్ఞను గైకొనుటయు, పొట్టేళ్ళ క్రొవ్వు అర్పించుట కంటె మాట వినుటయు శ్రేష్టము. తిరుగుబాటు చేయుట సోదె చెప్పుటయును పాపముతో సమానము; మూర్ఖతను అగపరచుట మాయా విగ్రహము గృహదేవతలను పూజించుటతో సమానము" (1 సమూయేలు 15:22, 23).

—ఫ్రెడ్ డిల్లాన్.

# ఆధ్యాత్మిక ఆలోచన

సానులకన్నా దొరసానులకన్నా
ఘనురాండ్రు హెబ్రీ మంత్రసానులు
మంత్రాలు తంత్రాలు లేని మహిళలు
ఫరో ఆజ్ఞకు భయపడని పడతులు
దేవునికే భయపడిన హితమతులు
దైవిక మేళ్లతో వర్ధిల్లిన గృహిణులు
"షిఫ్రా-పూయా" వారికి స్థిరమైన పేర్లు!
యాకోబులో మంత్రంలేదు
ఇశ్రాయేలులో శకునం లేదు కానీ;
క్రైస్తవ సమాజములందు నేడు
తంత్రగొట్టులు కొండెగాండ్రున్నారు !
మంత్రప్రసంగాలు సోదె ప్రార్థనలు
స్వస్థశాలలు దయ్యాల నిలయాలు
దేవుని నామమును అవమాన పరస్తున్నారు.
వారు ఆత్మలను రక్షించుటకు బదులు
అమాయకులైన వారిని భక్షించుచున్నారు
లేఖనాను సారమైన భక్తి వారిలో లేదు
వారిని అనుసరించేవారికి ముక్తిరాదు !
(నిర్గమ 1 : 15-21. సంఖ్యా 23 : 23. యిర్మి 9 : 4-6. మత్తయి 7:21-23. మత్త 23:15).

— M. సామ్యూల్ జాన్ కొణిదెపాడు

# సర్వసత్యము—సంపూర్ణ నియమము

## (All Truth & The Perfect Law)

(యోహాను 16 : 13; యాకో 1 : 25)

యోహాను సువార్తలో గల 13, 14, 15, 16, అధ్యాయము లందు క్రీస్తు తన శిష్యులతో యేకాంత సమావేశము జరిపి అనేక సంగతులను బోధించెను. వారి సమావేశ ఆరంభములో 12 మంది అపొస్తలులు ఉండిరి గాని ఇస్కరియోతు యూదా త్వర లోనే వారిని విడచిపోయి నందున పదనొకండుగురు మాత్రమే క్రీస్తుతో ఏకాంతమందు గడిపిరి.

పరలోక మందలి తండ్రి యొద్దనుండి క్రీస్తు తెచ్చిన సత్య మంతయు ఆయన శరీరధారియై యుండిన దినాలలో ప్రజలకు బోధించ లేదు. ఆయన విమోచన సంకల్పమును పూర్తి చేసి, పరమునకు వెళ్ళిన తరువాత పంపబోవు ఆదరణకర్తయైన పరిశుద్ధాత్మునికి సర్వ సత్యములోనికి అపొస్తలులను నడిపించు బాధ్యతను అప్పగించెను. లేక సర్వసత్యము అపొస్తలులకు బయలుపరుచు బాధ్యతను అప్ప గించెను. "నేను తండ్రిని వేడుకొందును, మీ యొద్ద ఎల్లప్పుడు ఉండు టకై ఆయన వేరొక ఆదరణ కర్తను అనగా సత్యస్వరూపియగు ఆత్మను మీ కనుగ్రహించును." "మీరు వినుచున్న మాట నామాట కాదు, నన్ను పంపిన తండ్రిదే." (యోహా 14:16, 24). "ఆదరణకర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నింటిని మీకు జ్ఞాపకము చేయును." (యోహా 14 : 26).

"నేను మీతో చెప్పవలసినవి ఇంకను అనేక సంగతులు కలవు గాని ఇప్పుడు మీరు వాటిని సహింపలేరు. అయితే ఆయన అనగా

సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును, ఆయన తనంతటతానే యేమియు బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవించబోవు సంగతులను మీకు తెలియ జేయును. ఆయన నా వాటిలోనివి తీసికొని మీకు తెలియజేయును గనుక నన్ను మహిమపరచును. తండ్రికి కలిగిన వన్నియు నావి. అందు చేత ఆయన నా వాటిలోనివి తీసికొని మీకు తెలియజేయునని నేను చెప్పితిని" (యోహా 16 : 12-15).

"తండ్రి యొద్దనుండి మీ యొద్దకు నేను పంపబోవు ఆదరణకర్త అనగా తండ్రి యొద్ద నుండి బయలుదేరు సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు ఆయన నన్ను గూర్చి సాక్ష్యమిచ్చును. మీరు మొదటి నుండి నా యొద్ద వున్నారు గనుక మీరును సాక్ష్యమిత్తురు." (యోహా 15:26-27).

## సర్వసత్యము

### అపొస్తలులు సర్వసత్యములోనికి ఎట్లు నడిపింపబడిరి ?

క్రీస్తు సిలువ మరణ సమాధి పునరుత్థానముల తరువాత నలువది దినముల వరకు వారికి కనబడుచు, దేవుని రాజ్య విషయములను గూర్చి బోధించుచు అనేక ప్రమాణములను చూపి వారికి తన్ను తాను సజీవునిగా కనుపరచుకొనెను.

"ఆయన వారిని కలిసికొని యీలాగు ఆజ్ఞాపించెను-మీరు యెరూషలేమునుండి వెళ్ళక నా వలన వినిన తండ్రియొక్క వాగ్దానము కొరకు కనిపెట్టుడి. యోహాను నీళ్ళతో బాప్తిస్మము ఇచ్చెనుగాని కొద్ది దినములలోగా మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందెదరనెను." (అ.కా. 1:3-5). "పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తి నొందెదరు గనుక మీరు యెరూషలేములోను,

యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను." (అ. కా. 1 : 8)

ఆ కాలమందు నూట ఇరువది మంది కలసి ప్రార్థించి యూదా పోగొట్టుకొనిన అపొస్తలత్వమునకు క్రీస్తు పునరుత్థానమునకు సాక్షిగా నుండు ఒకనిని చీట్లు వేసి ఎన్నుకొన్నారు. వానిపేరు మత్తీయ, అతడు పదునొకండుగురు అపొస్తులులతో కూడ లెక్కించబడెను. (అ. కా. 1 : 15-26).

తండ్రి వాగ్దానము కొరకు యెరూషలేములో అపొస్తలులు కనిపెట్టుచుండగా పెంతెకొస్తు అను యూదుల పండుగ దినము వచ్చినప్పుడు అపొస్తలు లందరు, ఒక చోటకూడి యుండిరి. అప్పుడు "వేగముగా వీచు బలమైన గాలివంటి యొక ధ్వని ఆకాశమునుండి అకస్మాత్తుగా వారు కూర్చుండియున్న యిల్లంతయు నిండెను. మరియు అగ్నిజ్వాలలవంటి నాలుకలు విభాగింపబడినట్లుగా వారికి కనపడి వారిలో ఒక్కొక్కరి మీద వ్రాలగా అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్ శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాటలాడసాగిరి." (అ. కా. 2 : 1-4).

పరిశుద్ధాత్మ వలన అపొస్తలులు మాట్లాడిన అన్యభాషలు వింటున్న పలుదేశముల వారికి అవి దేవుని గొప్ప కార్యములు గురించి వివరించుచున్నట్లు గ్రహించ గలిగిరి. అంతేగాక ఆ దినమున పేతురు చేసిన ప్రసంగము విని మారుమనస్సు పొంది పాపక్షమాపణ కొరకు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిరి. వారంత ఇంచుమించు 3 వేలమంది. వీరు విడచి వచ్చిన పెంతెకొస్తు పండుగ కొరకు మరల వెళ్ళక అపొస్తులుల బోధయందు ఎడతెగక యుండిరి (అపొ.2:36-47).

ఆ దినములలో శిష్యుల సంఖ్య విస్తరించుచుండెను. దేవుని వాక్యము ప్రబలమై శిష్యుల సంఖ్య యెరూషలేములో బలముగా విస్తరించెను. (అ. కా. 6 : 7).

## యూదుల వలన హింసలు

యూదా మత నాయకులు క్రీస్తు సంఘమును బహుగా హింసించుచు అపొస్తలులను బంధించి క్రీస్తు వాక్యము ప్రకటింపబడకుండునట్లు బహుగా ప్రయత్నించుచుండిరి. (అ. కా. 4 : 16-21, 5 : 40-42, 6 : 8-15, 7 : 54-60).

"ఆ కాలమందు యెరూషలేములోని సంఘమునకు గొప్పహింస కలిగినందున అపొస్తలులు తప్ప అందరు యూదయ, సమరయ దేశముల యందు చెదరిపోయిరి (అ. కా. 8 : 1).

చెదరి పోయినవారు సువార్త వాక్యము ప్రకటించుచు సంచారము చేసిరి. (అ. కా. 8 : 4)

ఆ దినములలో ఆయా ప్రదేశముల యందు ఏర్పడుచున్న స్థానిక సంఘములకు సువార్త సత్యము బోధించు నిమిత్తమై పరిశుద్ధాత్మ వలన వరములు పొందునట్లుగా అపొస్తలులు కొందరిపై చేతులుంచి ప్రార్థించుచుండిరి. అట్లువారు పొందిన వివిధములైన పరిశుద్ధాత్మ వరములతో జ్ఞాన వాక్యము బుద్ధి వాక్యము బోధించుచు ప్రవచనముల ద్వారా హెచ్చరించుచు తమ తమ స్థానిక సంఘములకు క్షేమాభివృద్ధి కలుగ చేయుచుండిరి (1 కొరింధి 12 : 4-11, అ.కా 8 : 17-20, అ.కా. 6 : 5-6).

గమనిక :- అపొస్తలులు మాత్రము పరిశుద్ధాత్మ పూర్ణులై సర్వసత్యము సంఘములకు బోధించుచు, వారిపై చేతులుంచి పరిశుద్ధాత్మ వరములను ఇచ్చుచు, తమ సంఘ బాధ్యతలను వారికి అప్పగించుచు వచ్చిరి. (అ.కా. 20 : 28)

ఇతరులపై చేతులుంచి పరిశుద్ధాత్మ వరములను ఇచ్చు అధి

కారము అపొస్తలులు మాత్రము కలిగి యుండిరి. గాని అపొస్తలుల వలన చేతులుంచబడి పరిశుద్ధాత్మ వరములు పొందిన వారెవరును మరియొకరిపై చేతులుంచి అపొస్తలులువలె వరములు నిచ్చు అధి కారము లేక యుండిరి.

1. ఉదా:- అ. కా. 8 : 17-20లో పేతురు యోహానులు సమ రయ సంఘ సభ్యులపై చేతులుంచి వరముల నిచ్చిరి. నిజమునకు ఫిలిప్పు అపొస్తలుల వలన చేతులుంచబడి పరిశుద్ధాత్మ వరములు పొందినవాడై (అ. కా 6 : 5-6) సమరయలో అనేక అద్భుతములు సూచక క్రియలు చేయుచు అక్కడ అనేక మందికి బాప్తిస్మము లిచ్చి యున్నను, వారిమీద చేతులుంచి వరము లిచ్చుటకు తనకు అధి కారము లేనందుననే యెరూషలేము నుండి అపొస్తలులు రావలసి వచ్చెను.

2. ఎఫెసులో :- (అ. కా. 19 : 5, 6) పౌలు వారిమీద చేతు లుంచగా పరిశుద్ధాత్మ వారి మీదకు దిగెను. అప్పుడు వారు భాషలు మాట్లాడుచు, ప్రవచించుచుండిరి

3. తిమోతి :- (1 తిమోతి 4 : 14, 2 తిమోతి 1 : 6).

నా హస్త నిక్షేపణము వలన నీకు కలిగిన దేవుని కృపావరము ప్రజ్వలింప చేయవలెనని నీకు జ్ఞాపకము చేయుచున్నాను.

4. రోమాలో వున్న క్రైస్తవులకు కృపావరము ఇచ్చుటకు పౌలు అపొస్తలుడు త్వరపడుచుండెను. (రోమా 1 : 12)

తిమోతి అపొస్తలుల హస్త నిక్షేపణవలన వరములు పొందిన వాడైనను ఇతరుల మీద చేతులుంచవద్దని అపొస్తలుని వలన ఆజ్ఞాపింపబడెను. (1 తిమోతి 5 : 22).

## ఆత్మ వరములు (1 కొరి 12 : 8-10)

1. బుద్ధి వాక్యము 2. జ్ఞాన వాక్యము 3. విశ్వాసము 4. స్వస్థపరచు వరము 5. అద్భుత కార్యములు చేయుశక్తి 6. ప్రవచన వరము 7. ఆత్మల వివేచన 8. నానావిధ భాషలు 9. భాషలకు అర్థంచెప్పే శక్తి.

ఈ వరములు ఆదిమ సంఘములలో నిజముగాను, నమ్మకముగాను, బలముగాను, క్రమముగాను, జరుగుచుండెడివి.

ఒకమాట :-

ఇప్పటి సంఘములలో అంతటి విశ్వాసము గలవారు లేనందున అట్టి వరములు పొందలేక పోవుచున్నారని తలంచ కూడదు. మన మెంతటివారమైనను దేవుడు తన వాగ్దానమును గూర్చి అలక్ష్యము చేయువాడు కాడు గాని అట్టి వరములు అప్పటి కొరకు పరిమితమై ఉండెను. ఏలయనగా ఆ కాలమందు సంపూర్ణమైయున్న దేవుని చిత్తము గ్రంథముగా వ్రాయబడి క్రొత్తనిబంధన లేఖనముగా రూపొందలేదు. అదే పూర్ణము గాని కాలము.

## అవి పరిమితమైన వరములు (1 కొరి 13:8-13)

"ప్రేమ శాశ్వత కాలముండును, ప్రవచనములైనను నిరర్థకము లగును, భాషలైనను నిలచిపోవును, జ్ఞానమైనను నిరర్థకమగును, మనము కొంత మట్టుకు ఎరుగుదుము, కొంత మట్టుకు ప్రవచించుచున్నాము, గాని పూర్ణమైనది వచ్చినప్పుడు పూర్ణము కానిది నిరర్థకమగును.

నేను పిల్లవాడనై యున్నప్పుడు, పిల్లవానివలె మాట్లాడితిని, పిల్లవానివలె తలంచితిని, పిల్లవానివలె యోచించితిని; ఇప్పుడు పెద్దవాడనై పిల్లవాని చేష్టలు మాని వేసితిని.

ఇప్పుడు అద్దములో చూచినట్టు సూచనగా చూచుచున్నాము. అప్పుడు ముఖాముఖిగా చూతుము. ఇప్పుడు కొంతమట్టుకే ఎరిగి యున్నాను, అప్పుడు నేను పూర్తిగా ఎరుగబడిన ప్రకారము పూర్తిగా ఎరుగుదును. కాగా విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ ఈ మూడును నిలుచును; వీటిలో శ్రేష్ఠమైనది ప్రేమయే"

వివరణ :- నిరర్థకమై నిలిచిపోయేవి, పూర్ణముకానివి. అవి ఏమనగా?

భాషలు, ప్రవచనములు, జ్ఞానము మొదలైన వరములు. వీటిని కలిగియుండుట, కొంతమట్టుకే యెరిగియుండుటయును అనుభవము మాత్రమే.

1. పిల్లవాని చేష్టలు అనగానేమి ?

పెంతెకొస్తు దినమున మూడు వేలమందితో స్థాపింపబడిన క్రీస్తు సంఘము బాల్యదశలో వున్నందున, పిల్లవానివలె తలంచి, పిల్లవానివలె యోచించి, పిల్లవానివలె చేసెను. అవియే విశ్వసించిన వారందరు చరస్థిర ఆస్తులు అమ్మి అందరికి, తమ, తమ అక్కరకొలది పంచిపెట్టిరి. భూములైనను ఇండ్లయినను కలిగిన వారందరు వాటిని అమ్మి, అమ్మినవాటి వెలతెచ్చి, అపొస్తలుల పాదములయొద్ద పెట్టుచు వచ్చిరి (అ.కా. 2:44-45, 4:34-37).

ఈ రీతిగా రక్షింపబడినవారు తమ చరస్థిర ఆస్తులు అమ్మి అపొస్తలుల పాదములయొద్ద పెట్టవలెనని పరిశుద్ధాత్మనుండి వారు బోధింపబడలేదు. అయినను వారట్లు చేయుట పిల్లవాని చేష్టలే.

పెద్దవాడనై పిల్లవాని చేష్టలు మానివేసితిని, దినములు జరుగుచుండగా సంఘము సంఖ్యలోను ఆత్మీయ స్థితిలోను క్షేమాభివృద్ధి చెందుచున్నప్పుడు పిల్లవాని చేష్టలు మానివేసెను.

పెద్దవాని చేష్టలు అనగా నేమి ?

మొదట ఒకడు సిద్ధమైన మనస్సు కలిగియుండి శక్తికి మించి కాదుగాని కలిమి కొలదియే ఇచ్చినది ప్రీతికరమగును. సణుగు కొనకను, బలవంతముగా కాకను, ప్రతివాడు తన హృదయములో నిశ్చయించుకొన్న ప్రకారము ఇయ్యవలెను (2 కొరి 8:12, 9:7). ప్రతి ఆదివారమున మీలో ప్రతివాడును తాను వర్ధిల్లినకొలది కొంత సొమ్ము నిలువ చేయవలెను (1 కొరి 16:2).

2. ఇప్పుడు అద్దములో చూచునట్లు సూచనగా చూచుచున్నాము అనగా యేమి ?

దేవుని చిత్తమైన సత్యవాక్యము సంఘమును గూర్చిన దేవుని నిత్యసంకల్పము. దేవదర్శనము వలనను, ఆత్మ ప్రేరేపణలవలనను, వరముల ద్వారాను బయలుపరచుబడుచుటయై యున్నది (1 కొరిం 2:7-10, ఎఫె 3:2-10, 2 కొరి 12:7). అద్దములో చూచినది మరచి పోగలరు అని యాకోబు 1:23, 24లో వ్రాయబడి యున్నది.

3. ముఖాముఖిగా చూచుట అనగా వ్రాయబడిన వాక్యమును, లేఖనములను ముఖాముఖిగా చదివి గ్రహించుటయే.

సంపూర్ణ నియమములో (Perfect Law) తేరిచూచి నిలకడగా ఉండువాడు విని మరుచువాడై యుండక క్రియలతో ధన్యుడగును. (యాకోబు 1:25).

4. కొంతమట్టుకే ఎరిగి యుండినదేమి ?

అపొస్తలు లందరు పరిశుద్ధాత్మ వలన సర్వసత్యములోనికి నడిపింపబడుచున్నప్పుడు ఎవరు మట్టుకువారు కొంత కొంతగా ఎరిగిన వారై యుండిరి. "పౌలుకూడ తనకు అనుగ్రహింపబడిన జ్ఞానము చొప్పున మీకు వ్రాసియున్నాడు" (2 పేతురు 3:15). అయితే అపొస్తలు లందరికి తెలుపబడిన సత్యమును వారు వ్రాసి 27 పుస్తకములు

గల గ్రంథముగా సిద్ధపరచినపుడు అది సర్వసత్యము, సంపూర్ణ నియమముగా రూపింపబడెను, అప్పుడు అది సంపూర్ణ నియమముగా పిలువబడెను.

ఇది చదువుట వలన, బోధించుట వలన, సంఘములో విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ వృద్ధి చెందుచుండెను. 1 కొరి 13 : 13 లో వ్రాయబడిన అంశమును బట్టి పూర్ణమైనది వచ్చిన పిమ్మటయే సంఘములో పూర్ణము కానివైన వరములు మొదలైనవి నిరర్థకములై పోయినవి కాని విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ, పూర్ణమైయున్న క్రొత్త నిబంధన గ్రంథముతో కలిసి నివసించును. కొందరు చెప్పుచున్నట్లు పూర్ణమైనది అనగా క్రీస్తు రెండవరాకడ సమయము అయినచో అప్పుడు ఇక విశ్వాసము, నిరీక్షణతో పనియేమున్నది. "ఏలయనగా మనము నిరీక్షణ కలిగియున్నవారమై రక్షింపబడితిమి. నిరీక్షింపబడినది కనబడునప్పుడు, నిరీక్షణతో పనియుండదు. తాను చూచుచున్నదాని కొరకు ఎవరు నిరీక్షించును" (రోమా 8:24).

ప్రేమ శాశ్వతకాల ముండును అనగా పూర్ణమైనదై యున్న క్రొత్తనిబంధన గ్రంథము వచ్చినపిమ్మట అది రాకముందు, అలాగే క్రీస్తు రెండవరాకడలో ఆయనను ఆయన నిత్య మహిమను మనము పొందినప్పుడు కూడ ఉండును. "ఏలయనగా ప్రేమ శాశ్వతకాల ముండును" "ప్రేమ శ్రేష్టమైనది".

పూర్ణమైనది=క్రొత్త నిబంధన గ్రంథము వచ్చినపుడు నిరర్థకమై ఆగిపోయేవి వరములు.

పూర్ణమైయున్న క్రొత్తనిబంధన గ్రంథము వచ్చినపుడు సార్థకమై నిలిచియుండేవి.

[సశేషము]

—పాల్ గూటం, గొల్లవిల్లి.

# పరిశుద్ధాత్మ కార్యములు

## ( Works of the Holyspirit )

ఈ పఠనమందు పరిశుద్ధాత్మ యొక్క వ్యక్తిత్వమును, శక్తిని, ప్రయోజనమును మరియు సన్నిధిని చూడగలము.

1. దేవుని యేడు ఆత్మలు :
   - a) జెకర్యా 4:10 యెహోవా యొక్క యేడు నేత్రములు
   - b) ప్రక 5:6 యేడు నేత్రములు దేవుని యేడు ఆత్మలు
   - c) యెష 11:1-2 వివేకము మనస్సు ఆలోచన బలము జ్ఞానము భయము మరియు పరిశుద్ధాత్మ
2. సృష్టి యందు పరిశుద్ధాత్మ
   - a) ఆది 1:2 దేవుని ఆత్మ జలములపైన అల్లాడుచుండెను.
3. మానవుని సృజించుటలో పరిశుద్ధాత్మ
   - a) యోబు 27:3 దేవుని ఆత్మ నా నాసికారంధ్రములలో ఉండెను.
   - b) యోబు 33:4 దేవుని ఆత్మ నన్ను సృజించెను.
4. క్రీస్తు జననములో పరిశుద్ధాత్మ
   - a) మత్త 1:20 క్రీస్తు పరిశుద్ధాత్మవలన గర్భమందు ఉద్భవించెను.
   - b) లూకా 3:22 పరిశుద్ధాత్మ శరీరాకారముతో పావురమువలె క్రీస్తు మీదికి దిగివచ్చెను.
   - c) లూకా 1:13-15 బాప్తిస్మమిచ్చు యోహాను తల్లి గర్భమున పుట్టినది మొదలుకొని పరిశుద్ధాత్మతో నిండుకొనెను.
   - d) యోహాను 3:34 క్రీస్తునకు కొలతలేకుండ ఆత్మ అనుగ్రహించబడెను.
5. పరిశుద్ధాత్మ అపొస్తలులకు వాగ్దానము చేయబడెను.
   - a) యోహాను 14:16-17 పరిశుద్ధాత్మ పులింగము (Masculine Gender)

b) యోహాను 14:26 పరిశుద్ధాత్మ వారికి జ్ఞాపకముచేయును

c) యోహాను 16:13 పరిశుద్ధాత్మ సర్వసత్యములోనికి వారిని నడిపించును.

6. మార్పు చెందుటలో పరిశుద్ధాత్మ

a) అ. కా. 2:1-4 అపొస్తలులు పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందిరి 1 కొరింథి 10:1-2 ఇశ్రాయేలీయులు మేఘములోను సముద్రములోను బాప్తిస్మము పొందిరి. అపొస్తలులు గదిలో శబ్దము నందు మునిగిరి.

b) అ. కా 11:15-17 కొర్నేలీ పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందెను.

7. పరిశుద్ధాత్మ మనకొరకు విజ్ఞాపనము చేయును.

a) రోమా 8:26-27 మనకొరకు విజ్ఞాపనము చేయును.

b) రోమా 8:34 క్రీస్తుకూడ మనకొరకు విజ్ఞాపనముచేయును.

8. పరిశుద్ధాత్మ నూతన జన్మయందు ఒకని శిశువుగా రూపించును.

a) కొలస్స 2 : 12 బాప్తిస్మమందు పాతిపెట్టబడుట లేచుట దేవుని క్రమము.

b) యోహాను 3:3-5 నీటి మూలముగాను ఆత్మమూలముగాను తిరిగి జన్మించుట

c) గలతి 4:29 ఆత్మను బట్టి పుట్టుట.

d 1 కొరింథీ 12:13 ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి.

e) లూకా 8:11 విత్తనము దేవుని వాక్యము

f) 1 పేతు 1:22-23 జీవముగల దేవుని వాక్యమూలముగా అక్షయ బీజమునుండి పుట్టింపబడినవారు... మీరు సత్యమునకు విధేయులగుటచేత

9. పరిశుద్ధాత్మ అంతరంగ పురుషుని ఆత్మలో యున్నది.

A. ఎఫెస్సీ 3 : 16 మీరు అంతరంగ పురుషుని యందు శక్తి కలిగి ఆయన ఆత్మవలన బలపరచబడవలెను.

B. II కొరింథీ 4:16 అంతర్య పురుషుడు దినదినము నూతన పరచ బడుచున్నాడు.

C. రోమా 6:6 ప్రాచీన స్వభావము ఆయనతో కూడ సిలువ వేయబడెను.

D. II కొరింథీ 5:17 క్రీస్తునందు నూతన సృష్టి. సృష్టి ఆత్మను కలిగియుండును.

10. పరిశుద్ధాత్మ ఆయనకు లోబడిన వారందరికీ అనుగ్రహించబడును.

A. అ.కా. 5:32 పరిశుద్ధాత్మ ఆయనకు విధేయులగు వారందరికీ అనుగ్రహింపబడును.

B. 1 యోహాను 4:13 దేవుడు తన ఆత్మను మనకు అనుగ్రహించి నాడు.

C. రోమా 8:16 ఆత్మ తానే మన ఆత్మతో సాక్ష్యమిచ్చు చున్నాడు.

D. రోమా 8:9 ఎవడైనను క్రీస్తు ఆత్మ లేనివాడైతే వాడాయన వాడు కాడు.

E. 1 కొరింథీ 3:16 దేవుని ఆత్మ మనలో నివసించుచున్నాడు.

11. పరిశుద్ధాత్మ పరిశుద్ధపరచి నీతిమంతులనుగా తీర్చును.

A. 1 కొరింథీ 6:11 దేవుని ఆత్మయందు మీరు కడుగబడి పరిశుద్ధ పరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి.

12. పరిశుద్ధాత్మ మనలను నడిపించును.

A. రోమా 8 : 14 పరిశుద్ధాత్మ నడిపించును. (మన శరీరమును ప్రాణము ఎట్లు నడిపించునో మన ఆత్మను పరిశుద్ధాత్మ అట్లు నడిపించును).

13. పరిశుద్ధాత్మ పెద్దలను నియమించును.

A. అ.కా. 20:28 పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులు అనుగా నుంచెనో...ఆ యావత్తు మందను గూర్చియు, జాగ్రత్తగా నుండుడి.

14. పరిశుద్ధాత్మ మనలను పునరుత్థానమందు జీవింపజేయును.

A. రోమా 8:10-11 క్రీస్తువలె ఆత్మ ద్వారా మనలను జీవింపజేయును.

15. పరిశుద్ధాత్మ క్రైస్తవులకు వరముల నిచ్చెను.

A. 1 కొరింథీ 12:7, 11 అవసరమైన వారికి వరముల నిచ్చెను.

16. పరిశుద్ధాత్మ నిత్యజీవమునకు సంచకరువుగా ఉన్నాడు.

A. ఎఫెస్సీ 1:13-14 పరిశుద్ధాత్మ మన స్వాస్థ్యమునకు సంచకరువు (Down Payment or Guarantee) గా ఉన్నాడు.

B. II కొరింథీ 1:22 ఆత్మఅను సంచకరువును అనుగ్రహించినాడు.

C. II కొరింథీ 5 : 5.

D. 1 యోహాను 2:25 నిత్యజీవము దేవునియొక్క వాగ్దానము.

17. పరిశుద్ధాత్మ వాటి ఫలము.

A. గలతి 5:22 ఆత్మ ఫలము.

18. పరిశుద్ధాత్మ, నీళ్ళు, మరియు రక్తము సాక్ష్యమిచ్చుదురు.

A. 1 యోహాను 5:6-8 ముగ్గురు ఏకీభవించి సాక్ష్యమిచ్చుచున్నారు.

19. పరిశుద్ధాత్మకు విరోధమైన పాపములు.

1. ఆత్మను ఆర్పకుడి.

A. 1 థెస్స 5:19 ఆత్మను ఆర్పకుడి.

2. పరిశుద్ధాత్మను దుఃఖపరచకుడి.

A. ఎఫెస్సీ 4:30 పరిశుద్ధాత్మను దుఃఖపరచకుడి.

3. పరిశుద్ధాత్మను మోసపుచ్చుట.

A. అ. కా. 5:3-4 పరిశుద్ధాత్మను మోసపుచ్చిరి.

20. బాప్తిస్మము పొందినవారికి పరిశుద్ధాత్మ అను వరము అనుగ్రహింపబడును అ. కా. 2:38.

A. నివసించు ఆత్మ II తిమో 1:14.

B. ఆత్మఫలములను అనుగ్రహించును గలతి 5:22.

C. ఈ ఆత్మఫలములను ఫలించుటద్వారా ఒకడు రక్షింపబడెనని మనము గ్రహించగలము. —వెండల్ టెనిసన్.

## బాప్తిస్మమిప్పుడు మిమ్మును రక్షించుచున్నది (1 పేతు 3:21)

### (Baptism doth also Now Save us)

1. బాప్తిస్మము రక్షణకొరకు మార్కు 16 : 15-16
2. బాప్తిస్మము పాపక్షమాపణ కొరకు అ.కా. 2 : 38
3. బాప్తిస్మము పాపములు కడిగివేసికొనుటకొరకు అ.కా. 22:16
4. బాప్తిస్మము ఒకని క్రీస్తునందుంచును. రోమా 6:3
5. బాప్తిస్మము ఒక ఆత్మీయ జన్మ యోహాను 3:1-7
6. బాప్తిస్మము ఒకని దేవుని కుమారునిగ చేయును గలతి 3:26-27
7. బాప్తిస్మము క్రీస్తును ధరించుకొనుట కొరకు గలతి 3 : 27
8. బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించును 1 పేతు 3:20-21
9. బాప్తిస్మము మిమ్మును క్రీస్తు శరీరములోనుంచును. 1 కొరి 12:13
10. బాప్తిస్మము ఒక సమాధి కొలస్స 2 : 12
11. బాప్తిస్మము ఆత్మీయముగ జీవింపజేయును కొలస్స 2 : 13.

—o—

— వెర్నోన్.

## సంక్షిప్త వార్తలు (Brief News)

I 1991 జనవరి 26వ తేదీ శనివారం తొత్తరమూడి క్రీస్తు సంఘ ప్రార్థనా మందిర ఆవరణలో డెల్టా ఏరియా బోధకుల మొదటి సమావేశము జరిగెను. తొత్తరమూడి మూలపాలెం మరియు కొండుకుదురు గ్రామాలలో సోదరులు దొగ్గా సామ్యూల్ గారు క్రీస్తు సువార్త ప్రకటించుచు మంచిపనిని కొనసాగించుచున్నారు. సోదరులు జాషువా కూటంగారు "ఆశ్చర్యకరుడు" అను అంశముపై గొప్ప సందేశాన్ని అందించిరి. బ్రదర్ ఇ, కె. వి. ప్రసాదరావుగారు కూడ దేవుని వాక్యమును ప్రకటించిరి. సువార్త కూటము అనంతరం కొందరు సంఘమునకు చేర్చబడిరి. సహవాసము యొక్క మాధుర్యాన్ని గమనించిన ప్రియ సోదరులు ప్రతినెల ఆయాప్రాంతములలో సమావేశ మగుటకు ఆనందకరమైన తమ నిర్ణయమును ప్రకటించిరి.

II 1991 ఫిబ్రవరి 20వ తేదిన పల్లంకుర్రు గ్రామములో డెల్టా ఏరియా బోధకుల సమావేశము జరిగెను. ఆయా ప్రాంతములలో దేవుని మహిమార్థమైన పనిని కొనసాగించుచున్న అనేక మంది బోధకులు హాజరైరి. ఆ రాత్రి పల్లంకుర్రు గ్రామ పంచాయితీ కార్యాలయము ఎదుట వేయబడిన పెద్ద టెంట్‌లో ఘనమైన సువార్త కూటము జరిగెను. ఆ కూటమునకు వందలాది ప్రజలు హాజరై సువార్తను వినగలిగిరి. సోదరులు పాల్ గూటంగారు, ఇ. కె. వి. ప్రసాద రావుగారు, యస్. ఏలీయగారు మరియు సి. హెచ్. రవిరాజుగారు దేవుని వాక్యమును గంభీరముగ బోధించిరి. ఆ ప్రాంతమందు గొప్ప సువార్త పరిచర్య జరిగెను. కొందరు విశ్వాసమునకు విధేయులైరి. సోదరులు బి. యోహానుగారు పల్లంకుర్రు, పవర్ పేట మరియు దొంతికుర్రు గ్రామాలలో సువార్తను బోధించుచున్నారు.

III 1991 మార్చి 27వ తేదీన అనాతవరంలో బోధకుల సమావేశము జరిగెను. అక్కడ నూతనముగా నిర్మించబడిన ప్రార్థనశాల సహా, జాషువా గూటంగారి ఆధ్వర్యమును తెరువబడెను. 9 మంది పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందిరి. సుమారు 80 మంది బోధకులు హాజరై డెల్టా ప్రాంతములో పని అభివృద్ధి చెందునట్లు, ఒకరి కొకరు సహాయపడునట్లు ప్రోత్సాహ పూరితమైన సంభాషణ జరిగెను. రాత్రి అనేకమంది సువార్త కూటమునకు వచ్చి రక్షణ సువార్తను వినిరి. బైబిళ్ళు, కీర్తనల పుస్తకములు సోదరులు జాషువా గూటంగారి ద్వారా పంచిపెట్టబడెను. సోదరులు బి. సుధాకర్‌గారు మరియు జాషువా గూటంగారు దేవుని వాక్యమును అందించిరి. సోదరులు ఇ. కె. వి. ప్రసాదరావుగారు చెయ్యేరు, అనాతవరం ప్రాంతములో సువార్తను చాటుచున్నారు.

IV 1991 ఏప్రిల్ 28వ తేదీన మాకనపాలెంలో బోధకుల సమావేశం జరిగెను. కాపచింతలపూడిలో కట్టబడుచున్న నూతన ప్రార్థనామందిర నిర్మాణమునకు సహకారముగా ఆయా ప్రాంతములలో పని చేయుచున్న బోధకులు తాము పనిచేయుచున్న

స్థానిక సంఘము పంపించిన ఒక ఆదివారపు చందా విరాళముగా యిచ్చిరి. అక్కడ 5 గురు సంఘముతో చేర్చబడిరి. రాత్రి కూటమందు సోదరులు జాషువా కూటంగారు అధ్యక్షత వహించగా సోదరులు పాల్ కూటంగారు, ఇకెవి ప్రసాదరావుగారు సువార్త ప్రకటించిరి. కూటమునకు హాజరైన అనేకమంది ప్రజలు ఆత్మీయముగా ఆశీర్వదింపబడిరి. పగలు గొప్ప సువార్త దండయాత్ర ఆ గ్రామమందు జరిగెను. గ్రామమందు క్రీస్తుకొరకు గొప్ప సంచలనము కలిగెను.

రాత్రి కూటము సోదరులు కుసుమ ఐజక్ గారి వందన సమర్పణతో సోదరులు V. చిన్నయ్యగారి ప్రార్థనతో ముగిసెను. సోదరులు కుసుమ ఐజక్ గారు మాకనపాలెం గ్రామములో గొప్ప సేవ చేయుచున్నారు. కూటము ముగియుసరికి చాలా రాత్రియైనను కూటమునకు హాజరైనవారు, బోధకులు గొప్ప ఆనందముతో తమతమ గ్రామాలకు తిరిగి వెళ్ళిరి. ★

---

Regd. No. H/KD—45/KD H.O.

*From*
**S A T Y A W A K K U**
P.O. Box 80
KAKINADA 533 001

No.

To

..............................................

..............................................

..............................................

..............................................